జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
Yadadri Temple
గురువారం 29 జనవరి 2026 పేజీలు : 14

2 లో..




నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు
# పకడ్బందీగా ఏర్పాట్లు



వార్త 2లో

నందికొండ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ

కలెక్టర్

## నామినేషన్ల ప్రక్రియను
# పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు జనవరి 28( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్?డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ నెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్న నేపథ్యంలో ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. పత్రాలు సరైన విధంగా ఉంటేనే నామినేషన్లు స్వీకరిం చాలని, ఉపసంహరణ తేదీలను అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహక రించాలి

– నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

2 లో..

## మున్సిపల్ ఎన్నికలను
# పారదర్శకంగా నిర్వహించాలి

ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులు కీలకపాత్ర పోషించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో మున్సిపల్ ఎన్నికల సందర్బంగా ఏర్పాటు చేసిన జోనల్ అధికారులు, ఎఫ్ఎస్టి , ఎస్ఎస్టి ,విఎస్టి, వ్యయ పరిశీలకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ...మిగతా 2లో

# నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ

ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి





**కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు కావడంతో కోదాడ పురపాలక కార్యాలయంలోని కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులు కీలకపాత్ర పోషించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంత రాలు తలెత్తకుండా చూసుకోవాలని, ఫిర్యాదులకు తక్షణ స్పందన అందించాలని ఆదేశించారు.వ్యయ పరిశీలకులు ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చు పరిమితిని తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించడం వ్యయ పరిశీలకుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.డబ్బు, బహుమతులు, మద్యం వంటి వాటి అక్రమ పంపిణీని అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్?తో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఉంచి, అవసరమైతే తక్షణ ఎస్ఎస్టి బృందాలు నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్?పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఎఫ్?ఎస్?టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని,పెళ్లిళ్లకు సంబందించి ఆస్పత్రికి వెళ్లే వారి విషయంలో ఉదాసీనతతో వ్యవహరించాలని,నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యయ పరిశీలకుల నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్,మాస్టర్ ట్రైనర్ రమేష్,జోనల్ అధికారులు,ఎఫ్ఎస్టి,వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**నందికొండ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన**

**మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం**

**ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అధికారికంగా వెల్లడి**

**నాగార్జున సాగర్ జనవరి 28 ప్రజా జ్యోతి**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 6 మున్సిపాలిటీలు,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈనెల 28వ తేదీ నుండి 30వ



తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం ఆయన నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని,సామాగ్రి పంపిణీ మరియు రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్,13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు,జిల్లాలో 162 వార్డులలో,475 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది మున్సిపాలిటీలలో అధికారులు పోస్టర్లు,బ్యానర్లు,కరపత్రాల వంటివి తొలగిస్తున్నామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకుగాను 2260 మంది సిబ్బంది అవసరం ఉందని, గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించిన వారిని ఈ ఎన్నికలలో వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని,గురువారం ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా








ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొత్తం మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని,ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి,మున్సిపల్ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

**- నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**హాలియా,జనవరి28(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా సాగేలా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను నామినేషన్ కేంద్రాన్ని హెల్ప్ డెస్క్ రిటర్నింగ్ అధికారి గదిని పరిశీలించారు.అంతేగాక ఎన్నికల పంపిణీ కేంద్రం రిసెప్షన్ కేంద్రాలను కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఓట్ల లెక్కింపు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు.నామినేషన్లు స్వీకరించే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు నామినేషన్ల వివరాలు ఈ పోల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులలో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలిపారు. ఎన్నికల షెడ్యూలు విడుదల అయినందున ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమల్లోకి వచ్చిందని ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పిడి రాజ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఎండిఓ సుజాత,ఎంఈఓ ముచ్చర్ల శ్రీనివాస్,సీఐ సతీష్ రెడ్డి, ఆర్ ఐ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా విజయ గణపతి దేవాలయం 21వ వార్షికోత్సవం

### కనులపండువగా స్వామివారి కళ్యాణం



కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని శ్రీ విజయ గణపతి స్వామి దేవాలయ 21వ వార్షికోత్సవం బుధవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తెల్లవారుజామునే స్వామివారికి విశేష అభిషేకములు, గణపతి హోమం శాస్త్రోక్తంగా జరిపారు. తీరొక్క పూలతో స్వామివారిని అందంగా అలంకరించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు కనులపండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలపతి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, అన్నదాత ఓరుగంటి బ్రహ్మం, కోశాధికారి వంగవీటి లక్ష్మణరావు, కొక్కు లక్ష్మీనారాయణ, చలపాటి శివకుమార్, భాస్కర్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, బుడిగం వెంకటరమణ, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### గుండాల మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు

గుండాల, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):



దేశవ్యాప్తంగా మూడో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించేందుకు ఫిబ్రవరి 26న నిర్వహించనున్న ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్?ఎల్?ఎస్) పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని గుండాల మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు ఉపాధ్యాయులను కోరారు. ఈ పరీక్షను జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్?సీఈఆర్టీ) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి మాట్లాడుతూ, విద్యార్థుల మౌలిక విద్యా నైపుణ్యాల అభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ, గుండాల మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మూడో తరగతి చదువుతున్న 102 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో జరగబోయే పరీక్షకు విద్యార్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేసి జిల్లాలో గుండాల మండలానికి మంచి ర్యాంకు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్పీలు జంపాల రాజు, మత్స్యగిరి, సీఆర్?పి దేవనబోయిన లింగయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

### కర్ల రాజేష్ కుటుంబానికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ అండగా ఉంటుంది

కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):



సమాజంలో అట్టడుగు, అణగారిన వర్గాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ నివాసానికి సొసైటీ వ్యవస్థాపకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆదేశాల మేరకు వెళ్లి రాజేష్ తల్లి లలితమ్మకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయల చెక్కును అందజేశారు. రాజేష్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా తమ సంస్థ ద్వారా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు, అభాగ్యులకు తమ సంస్థ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ కడమంచి సహదేవ్, ఈసీ మెంబర్లు మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, నరేష్, స్థానిక నాయకులు ఏపూరి రాజు, గంధం యాదగిరి, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల ఉద్యోగికి నిత్యాదరణ

### ఉత్తమ ఆర్డీవో సూర్యనారాయణకు ఘన సన్మానం

### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య

కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):

విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా 'ఉత్తమ ఆర్డీవో' అవార్డు అందుకున్న సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సూర్యనారాయణ వంటి నిజాయితీ గల అధికారులు వ్యవస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘు వర ప్రసాద్ ,ఆర్థిక కార్యదర్శి వీరబాబు, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు గడ్డం నర్సయ్య , పొట్టా జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెంలో సి యస్ సి నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడిగూడెం, జనవరి 28, ప్రజా జ్యోతి:

తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్,రామాపురం సర్పంచ్ భూతుకూరి వెంకటరెడ్డి లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మలమూత్రాలు చేయరాదని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామంలో మరుగుదొడ్లు లేని గృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజల ముందుకు రావాలని కోరారు. మంత్రివర్యులు ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మండలంలో అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్సూర్ నాయక్,ఏపిఒ రవి, ఏపియం దుర్గా ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఒ కోటయ్య,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను,గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్,రషీద్,ఇఒ శ్రీనివాస్, టిఏ అంజిరెడ్డి, సి ఓ లు విజయ్,కృష్ణ,సిసి శ్రీనివాసరావు,వెలుగు సిబ్బంది జ్యోతి,ఉమా,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు లక్ష్మీ,శ్రీలేఖ, అలివేలమ్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులకు ప్రాధాన్యత కోసమే సీఎం కప్ క్రీడలు

**నడిగూడెం, జనవరి 28 ,ప్రజా జ్యోతి:**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాల వెలికి తీయడం కోసమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోనిశ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 2025 సెకండ్ విడత సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్తిస్తుందని, క్రీడాకారులు సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోని, రాష్ట్ర స్థాయిలో పాల్గొని గ్రామానికి, మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, రామాపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,బూత్కూరి వెంకటరెడ్డి, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేందర్ రావ్, ఎంపీఓ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఆర్ ఐ లు గోపాలరావు,మాల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక



ఉమారాణి,జిపిఒ కోటయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీఫ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను, గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన.. కోదాడ షీ టీం

**కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజా జ్యోతి):**

ఎస్పీ కె నరసింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డి కోదాడ షీ టీం ఎస్ ఐ మల్లేశం పట్టణం లోని షిరిడి సాయి నగర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది కోదాడ షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేలి వేధింపులపైలి100లి కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా







ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, "ఫ్రాడ్ కా పుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనకల్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ మాధురి శర్మ, రిటైర్డ్ సిఐ ఇంటెలిజెన్స్ అబ్దుల్ హమీద్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య,చారి,కృష్ణ,సత్యం,నాగార్జున విద్యార్థినిలు మరియు కళాశాల, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా చెన్నకేశి వెంకయ్య

**చింతలపాలెం, జనవరి 28 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండల సర్పంచ్? ల ఫోరం అధ్యక్షుడిగా చెన్నకేశి వెంకయ్య బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొల్లా భూలక్ష్మి, షేక్ అమీరున్ బీని, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సుందర్?రావును ఎన్నుకున్నారు. అలాగే మాలవత్ శారద, ఐలపంగు మాధవి కార్యవర్గ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్?ల ఫోరం నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.



# 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి నరేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో వార్డు అభివృద్ధి చేస్తాను**

**మీ బిడ్డ గా మాట ఇస్తున్న**

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి**

**భువనగిరి,జనవరి 28**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని,10వ వార్డు, హౌజింగ్,బోర్డు కాలనిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి,నరేష్ చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ,చదువుకున్న యువకుడిని వార్డులో మంచి చెడు తెలిసిన వ్యక్తిని గడప గడప కు పరిచయం ఉన్న వ్యక్తిని,వార్డు ప్రజల కష్ట సుఖాలలో,పాలు పంచు కున్నవాడిని 10వ వార్డులో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన ఆర్థికంగా, మరియు సామా జికంగా,కుల మతాలకు అతీతంగా,అందరిని ఆదుకున్న వాడిని వార్డులో గడప గడప ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన వాడిని అని అన్నారు.అదే విధంగా వార్డులో ప్రతి పండుగకు కుల మతాలకు అతీతంగా అందరికి సహకారం అందించినవాడిని కావున 10వ వార్డు కౌన్సిలర్ గా ఒక్క అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.అలాగే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో వార్డును అభివృద్ధి పథం లో నడిపిస్తానని మాట ఇస్తున్నాను.



# సుందర్ నగర్ కు చెందిన 100మంది బి ఆర్ ఎస్ లో చేరిక

**కండువాలు కప్పిన మాజీ ఎంపి, ఎమ్మెల్యే లు**

మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని 18 వ వార్డు సుందర్ నగర్ కు చెందిన సుమారు వందమంది బుధవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, సిద్దార్థ ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్, గుంజ కొండలు, గొడిగ మల్లేష్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరేందుకు రాగా, వారికి మాజీ ఎంపి, ఎమ్మెల్యే లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు అభ్యర్థి వల్లంపట్ల వినోద్, గుంజ శ్రీనివాస్, చింతకుంట్ల చాంద్, గుడుగుంట్ల కిషోర్, పందిరి అరుణ్, కుర్ర రాజు, దండే మధు, పెంద్ర నాని,సాయిరాం, సైదులు, అశోక్, పాల్గొన్నారు.



# ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



**నాంపల్లి, జనవరి,28(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామీణ స్థాయి యువత, పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జరిగే క్రీడల్లో ప్రతిభ కనబరిచి నియోజకవర్గం స్థాయిలో జరిగే సీఎం కప్ 2025-2026 క్రీడలకు ఎంపిక కావాలని కోరారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు జనవరి 31 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 29 నుండి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్

**పాలకవీడు, జనవరి 28(ప్రజా జ్యోతి):**



పాలకీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2025 - 26 క్రీడా పోటీలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సీఎం కప్ 2025-26 పాలకీడు మండల కన్వీనర్, మండల ఎంపీడీవో జి. లక్ష్మి, , సీఎం కప్ సభ్యుడు, మండల విద్యాధికారి ఈ. కాటయ్య ఒక ప్రకటనలో తెలిపారు,ఈనెల 29న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడల సెలక్షన్స్.

31న ఖో-ఖో, యోగ, అథ్లెటిక్స్ క్రీడల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు,ఎంపికైన క్రీడాకారులు హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు,గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ 2025 - 26 వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకే ఈ సెలక్షన్స్ లో పాల్గొనే అర్హత ఉంటుందని అన్నారు.

# రైతులు సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలి

రామన్నపేట, జనవరి 28 (ప్రజా జ్యోతి )

వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్)లోని సభ్యులందరూ విధిగా రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం పొందాలని ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రం కోరారు. బుధవారం రామన్నపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎఫ్పీజీల ఏర్పాటుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి సీఈక, జి. జంగారెడ్డి. సీనియర్ ఉద్యోగి రాములు, సింగిడిందో మాణికైరెక్టర్ నాగు అంజనేయులు, మంటి అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి గర్వకారణం

## మేరా భారత్ మహాన్ -- ఇండియన్ అచీవర్ అవార్డు 2026' ప్రదానం

**మోత్కూరు జనవరి 28 (ప్రజాజ్యోతి)**




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన శ్రీ రాజమాత ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తిస్తూ, సిరాజ్ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్?లోని భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మేరా భారత్ మహాన్ -- ఇండియన్ అచీవర్ అవార్డు 2026' ను ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ రెడ్డిలకు అవార్డులు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా తమ ఫౌండేషన్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవం అందించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.

తమతో పాటు ఫౌండేషన్?కు చెందిన మరో 10 మంది సభ్యులకు కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ అవార్డు ఫౌండేషన్ సభ్యుల్లో మరింత సేవాభావాన్ని పెంచి, భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మోత్కూరు జనవరి 28 (ప్రజాజ్యోతి)**




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి. హెచ్. హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్?కు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆరు మున్సిపాలిటీలలో ఇప్పటివరకు నాలుగు మున్సిపాలిటీల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్?డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్, ఆస్తులు--బాధ్యతల వివరాలు, క్రిమినల్ కేసుల సమాచారం, అవసరమైన ఫీజు రశీదు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. అన్ని పత్రాలు సమగ్రంగా ఉన్నప్పుడే నామినేషన్?ను స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ దాఖలుకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్?డెస్క్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించాలని, అవసరమైన సూచనలు ముందుగానే అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో గుంపులు ఏర్పడకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని, ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ వరకు మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్ జ్యోతి, ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సీఐ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి వడ్డెపల్లి యాదగిరిని గెలిపించాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):

పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్డెపల్లి యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సిపిఎం పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, కార్మికుల సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను మున్సిపల్ సమావేశాల్లో బలంగా వినిపించగల నాయకుడిగా వడ్డెపల్లి యాదగిరిని గెలిపించాలని కోరారు. కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య తో పాటు పార్టీ సభ్యులు, వార్డు ప్రజలు చంద్రకళ, అనసూయ, రామచంద్రం, బాలయ్య, రాజన్ బాబు, కుమార్, మంగమ్మ, యాదమ్మ, అండాలు, మంజుల, ఉషయ్య, రమేష్ , వెంకటమ్మ , దానయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తొలిరోజు బోణి..
# నాలుగే నామినేషన్లు..!





## మందకొడిగా ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ ఎన్నికల పక్రియ కొనసాగుతున్న వేళ మొదటి రోజు బుధవారం మొదలైన నామినేషన్ల పర్వం మందకోడిగా ప్రారంభమైంది. మొదటిరోజు కేవలం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు 29వ వార్డులో దోనేటి సైదులు, 31 వ వార్డులో నల్లగంతుల నాగలక్ష్మి, నామినేషన్లు దాఖలు చేయగా,4వ వార్డు లో కాంగ్రెస్ నుండి, 26వ వార్డు లో బిజెపి నుండి పి. వెంకటేశ్వర్లు లు ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు .నామినేషన్లకు 29,30వ తారీకు రెండు రోజులే మిగిలిన ఉండగా మొత్తం 48 వార్డులకు నేడు, రేపు నామినేషన్ల తాకిడి పెరగనుంది.

# బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన నాయకులు

కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలో ని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు పోచంరెడ్డి మోహన్ రెడ్డి, కన్నెగంటి నవీన్, గడ్డం గోపి, దూది గాని పిచ్చయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు అంబటి కృష్ణ, ఆడావత్ అశోక్ నాయక్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించా రు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేస్తున్న కృషికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో భారాస క్లీన్ స్వీప్ ఖాయం.. గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డి



**ఆలేరు జనవరి 28( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో భారాస పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతుందని మాజీ ప్రభుత్వ విప్?, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్?రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు.బుధవారం ఆలేరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్?లో నిర్వహించిన భారాస ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, వార్డుల వారీగా విస్తృత ప్రచారం నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజల్లో ఎన్నడూ లేనంత వ్యతిరేకత ఏర్పడిందనిపేర్కొన్నారు. జిల్లాలోని మెజారిటీ మున్సిపాలిటీలను భారాస పార్టీ కైవసం చేసుకోబోతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీలో పోటీ చేయనున్న 12 వార్డుల భారాస కౌన్సిలర్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. టికెట్ల కోసం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, రానున్న రోజుల్లో వారికి పార్టీ పరంగా మంచి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. టికెట్ పొందిన అభ్యర్థులకు అందరూ సహకరించి విజయం సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఆలేరులో పోటీ చేయనున్న భారాస కౌన్సిలర్ అభ్యర్థులు:పాకాల మౌనికమోతె కనకమ్మయాట శివబీజని కళ్యాణిమొరిగాడి మాధవిరాయపురం శ్రీనివాస్‌బింగి లతపాశికంటి శ్రీనివాస్‌కందుల బాబు పోరెడ్డి జయపంతం కృష్ణమోర్లా సునీతభారాస మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, నాయకులు బొట్ల పరమేష్, కందుల శంకర్, వస్పరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన

**రామన్నపేట,జనవరి 28 (ప్రజా జ్యోతి)**

గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మాజీ సర్పంచ్ కంకనాల నర్సింహారెడ్డి స్మారకార్థం ఆయన కుమారుడు రంజిత్ రెడ్డి రూ 1.50లక్షల ఆర్థిక సహాయంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్మించే వేదిక ( స్టేజీ) నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు ఆర్ సుధారాణి, ఉపాధ్యాయులు రఘుమారెడ్డి, మేడి మధు, కాన్సీరాం, వెంకట్‌ంరెడ్డి, జయశ్రీ. లలిత తదితరులు పాల్గొన్నారు.




# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**రామన్నపేట జనవరి 28 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ పరిధిలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ముందుగా జోనల్ సూపర్వైజర్ బాలజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ హె,చ్,ఐ వి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకుంటేనే వ్యాపించే వ్యాధి అని మాట్లాడడం జరిగింది. ఈ వ్యాధి హె,చ్,ఐ వి వచ్చిన వారితో కలిసి జీవించడం వల్ల కానీ వారితో షేక్ హ్యాండ్ ఇవ్వడం వల్ల కానీ, వారు వాడిన మరుగుదొడ్లు ఇతరులు వాడటం ద్వారా కానీ, వారిని కుట్టిన దోమలు ఇతరులను కుట్టడం ద్వారా గాని ఈ వ్యాధి వ్యాపించదు అని తెలియజేయడం జరిగింది. కావున 18 సంవత్సరాల వయసు పైబడిన వారు వారు



తప్పనిసరిగా ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని, రోగి యొక్క స్థితిని తెలుసుకొని, ఆరోగ్యంగా జీవించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రక్తపరీక్షలు నిర్వహించుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి**

ఆలేరు జనవరి 28 (ప్రజా జ్యోతి )

ఆలేరులో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం ఆలేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ విప్?, ఆలేరు ఎమ్మెల్యే




బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు ముందస్తుగా పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు.మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు రాని అభ్యర్థులు అధైర్యపడవద్దని, వారికి పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని మైనార్టీలకు కౌన్సిలర్ పదవి చిన్నదిగా మారుతుందని, వారికి రాష్ట్ర స్థాయిలో పెద్ద నామినేటెడ్ పదవులు లభించేలా ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీలో పోటీ చేయనున్న 12 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను అధికారిక ంగా ప్రకటించారు. ఆలేరులో కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు: చింతలపణి సునీత వానరాశి మరియమ్మ మార్క్ సందుల సురేష్ గుత్త శమంత చింతకింది మురళి అంగడి ఆంజనేయులు బిజన బాలమణి పాము అనిత వస్తం ఆంజనేయులు మల్లె సరిత జూకంటి సంపత్ జెట్ట నీరజ పాల్గొన్నవారు: సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బీర్ల శంకర్, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి నీలం పద్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏజాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల 20 నెలల వేతనాలు చెల్లించాలి

## ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసిన కార్మికులు

సంస్థాన్ నారాయణపురం,



జనవరి 28, (ప్రజాజ్యోతి) : గత 20 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ గత 20 నెలలుగా వేతనాలు లేక పంచాయతీ కార్మికులు ఫస్ట్ నుండి పని చేస్తున్నారన్నారు. మండలంలోని 31 గ్రామపంచాయతీల పరిధిలో 175 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అందులో 101 మందికి మాత్రమే ఆన్లైన్ పేరు నమోదు చేశారని తెలిపారు. మిగిలిన వాళ్ళ పేర్లు నమోదు చేయలేదని వారికి కేవలం 5000 వేతనం ఇస్తూ బానిస లాగా చూస్తున్నారన్నారు. ఆన్లైన్లో ఉన్నవాళ్లకు కూడా 20 నెల నుంచి వేతనాలు రావడం లేదన్నారు. సమ్మె చేసిన కాలంలోనూ జీతాలు ఇవ్వలేదని జీవో 51 సవరించాలన్నారు. వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రకాంత్, రేవనపల్లి వీరస్వామి, భద్రగోని వెంకటేశం, మెగావత్ విజయ, చంద్రయ్య, మెగావాతు కోమ, వాంకుడోత్ మోర్యా, రేవనపల్లి లక్ష్మమ్మ, సుక్క గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు ఆరు నామినేషన్లు స్వీకరణ: మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి



చౌటుప్పల్, జనవరి 28 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో తొలి రోజు ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా 2వ వార్డు సూర్వి మంజుల, 9వ వార్డు మొగుదాల పావని, 14వ వార్డు ఉడుగు జ్యోతి, 16వ వార్డు నుంచి వెన్?రెడ్డి సంధ్య నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్?ఎస్ పార్టీ అభ్యర్థులుగా 5వ వార్డు కొయ్యడ శేఖర్, 13వ వార్డు తూర్పునూరు శోభ నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతుందని. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ నామినేషన్ల స్వీకరణ చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# మురికి కాలువలు శాశ్వత పరిష్కారం

## సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

మునుగోడు జనవరి,28, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని బట్లకాల్వ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి మోరి లేకపోవడంతో దుర్గంధ కరం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి లో ఉన్నది అన్న భ్రమలో ఉండిపోయిన అధికారులను ఇన్నేళ్లు నుండి ఇటువైపు ఏ ఒక్క అధికారి కూడా చూడకపోవడం విడ్డూరం అని వెంటనే స్పందించి ఈ సమస్యను ఎమ్మెల్యే



రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్తానని అదేవిధంగా మురికి నీరు వెళ్లే విధంగా శాశ్వత పరిష్కారం చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో10 వార్డ్ నెంబర్ అనూష జగన్ మరియు గ్రామ ప్రజలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రియుడి మోజులో భర్తను కడతేర్చిన భార్య

## సీత్యాతండా లో వెలుగు చుసిన దారుణం

మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):

ప్రియుడి మోజులో పడి అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను భార్య హతమార్చిన దారుణ ఘటన మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సీత్యతండ గ్రామపంచాయతీకి చెందిన రమావత్ రవి(32) వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రవి భార్య రమావత్ లక్ష్మి వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసిన భర్త రవి పలుమార్లుమందలించాడని సమాచారం. అయినప్పటికీ భార్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలోనే తల్లిదండ్రుల వద్ద ఉన్న తన భార్య దగ్గరకు వెళ్లగా మంగళవారంభార్యభర్తల మధ్య గొడవ జరిగి రవి రాత్రి తిరిగి సీత్యతండకు రావడం జరిగింది. దీనిని మనసులో పెట్టుకున్న రవి భార్య లక్ష్మి తన అక్రమ సంబంధానికి ఎప్పుడు అడ్డుగానే ఉంటాడని భావనతో ప్రియుడుతో కలిసి అర్ధరాత్రి సీత్యతండ గ్రామంలోని తన





నివాసంలో నిద్రిస్తున్న భర్తను ప్రియుడితో కలిసి హతమార్చింది.అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల ముందు లొంగిపోయింది.మృతుడి తండ్రి రమావత్ లక్ష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి రమావత్ ప్రేమ్ కుమార్, రమావత్ రాంబాబు ఇద్దరు కుమారులున్నారు. అక్రమ సంబంధం పెట్టుకొని ప్రియుడితో కలిసి అభం శుభం తెలియని రమావత్ రవిని దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుని బంధువులు,తండా వాసులు డిమాండ్ చేశారు.రవి మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.వారిలో గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమాదేవి వెంకన్న, ఉప సర్పంచ్ సైదా నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ సుధాకర్, వాంకుడోతు శ్రీనునాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు, వేములపల్లి, మాజీ చైర్మన్లు గడ్డంసుధాకర్‌రెడ్డి, జెరిపోతుల రాములు గౌడ్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సహకార సంఘం సీఈఓ ఆకిటి నరేష్,సిబ్బంది తదిత రులున్నారు.

# గాజుల మల్కాపురంలో సమ్మక్క సారలమ్మ జాతర

**పెన్ పహాడ్ జనవరి 28( ప్రజా జ్యోతి):**





మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతర కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి, జాతరలో భాగంగా గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం నుండి దేవతలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకొని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్నారు. డోలు,మేళ తాళాలు, నడుమ గిరిజన సాంప్రదాయ నృత్యాలు, గోవిందా నామస్మరణాలతో నిర్వహించిన ఈ ఊరేగింపు గ్రామంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఊరుకు సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు.జాతర సందర్భంగా గ్రామంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది జాతర కార్యక్రమాలు రాబోయే మూడు రోజులలో కబడ్డీ, కోలాటాలు, డాన్స్ బేబీ డాన్స్,మూడు రోజులపాటు  కొనసాగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి తెలిపినారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపినారు జాతరకు వచ్చే భక్తులకు భోజనం వసతి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినామన్నారు.చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు, ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కుందూరు వెంకటరెడ్డి,బండి మధుసూదన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఎస్ కే బేగం జాన్ పాషా, బండి సత్యనారాయణరెడ్డి, బచ్చలకూరి సైదులు,బుల్లి కొండ వీరస్వామి,షేక్ మస్తాన్ ఉష, షేక్ జాన్సాబ్, హుస్సేన్,మండాది పాపయ్య, బండి పాపిరెడ్డి, రవీందర్ రెడ్డి, వరకాల అంజయ్య, గుండు లక్ష్మీనారాయణ,నాతాల రమణారెడ్డి, బండి రంగారెడ్డి, దొంత గాని జానయ్యగౌడ్, దూదిపాల సంతోష్,డి సూర్యం,బండి రవీందర్ రెడ్డి, ధారావత్ వెంకన్న నాయక్,బోళ్ల జానకిరామ్ రెడ్డి దూదిపాల యాదగిరి, మంకెన వీరారెడ్డి, బెల్లంకొండ లక్ష్మి,బండి పాపిరెడ్డి,జడల రవీందర్,వార్డు నెంబర్స్ జెక్కి వెంకన్న, కుందూరు శిరీష, బచ్చలకూరి శ్రీలత,నారగాని నాగమణి సైదులు,ఎస్. కె యాకూబ్ అలీ, ఎస్ కె మౌలా బి, కుందూరు వెంకట్ రెడ్డి, దేవి రెడ్డి సునంద, బండి వనిత, మరియు భారీగా భక్తులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో వైభవంగా మార్కండేశ్వర స్వామి రథోత్సవం

### – ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

### ఆకట్టుకున్న కోలాట నృత్య ప్రదర్శనలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థాన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో రథాంగ హోమం, దిష్టికుంభం తదితర శాస్త్రోక్త కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి రథోత్సవం సందర్భంగా సీతవారి సేన ఆధ్వర్యంలో తాళమేల, మృదంగ వాయిద్యాల మధుర నాదాల మధ్య కోలాట నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మశాలి చేనేత కార్మిక సంఘం సహకారంతో భద్రావతి భావనా ఋషి స్వామివారి రథాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించగా,



స్వామివారి ఊరేగింపు కన్నుల పండుగగా నిలిచింది. పద్మశాలి యువజన సంఘం సౌజన్యంతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిరసాన్ని మరింత పెంచాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు డాక్టర్ సీత



సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల, జనవరి 28 (ప్రజా జ్యోతి):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్?స్టేషన్ పనులకు బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని తెలిపారు. సబ్?స్టేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు, గ్రామ ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 33/11 కేవీ సామర్థ్యంతో విద్యుత్ సబ్?స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా వెల్మజాల నుంచి సీతారాంపురం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు కూడా అతి త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ సర్పంచ్ కాళీ పద్మా వెంకన్న,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,గుండాల మండలం మాజీ అధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి,గోల్కొండ యాదగిరి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి పాల్గొన్నారు.విద్యుత్తు శాఖ అధికారులు డీఈ వెంకటేశ్వర్లు,ఏడీ బాలు నాయక్,గుండాల మండలం ఏఈ అంబాల నరసింహ,కన్స్ట్రక్షన్ టెక్నికల్ డీఈ సుధీర్ కుమార్,కన్స్ట్రక్షన్ ఏడీ రవీందర్,కన్స్ట్రక్షన్ ఏఈ అనిల్?తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లం మల్లయ్య పై చర్యలు తీసుకోవాలి...!!

**మోతె జనవరి 28( ప్రజా జ్యోతి ):**

గత నాలుగు రోజుల క్రితం కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని బుధవారం మోతే మండల పరిధిలోని మాజీ జెడ్పిటిసి సర్పంచులు సీనియర్ నాయకులు జిల్లా ఎస్పీ నరసింహ గౌడ్ కు వినతి పత్రం అందజేసినారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలు తమ సొంత బిడ్డలు కుటుంబ సభ్యులని అనుకొని పరిపాలన చేస్తూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న ఉత్తమ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు అడ్డగోలుగా మాట్లాడుతున్న వాటిపై జిల్లా పోలీస్ యంత్రాంగం శాఖ పరమైన చర్యలు చేపట్టి కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు. నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అయిన ఉత్తమ్ దంపతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి లేనిచో భవిష్యత్తులో అతని నియోజకవర్గంలో అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమాలకు అడ్డగా మార్చిన బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం చూస్తుందని తగిన సమయంలో తన అహంకారానికి



ప్రజలు బుద్ధి చెబుతారని మోతె మండల నాయకులు ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోత్ మాతృనాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు నూకల మధుసూదన్ రెడ్డి మండల సీనియర్ నాయకుడు సామ వెంకటరెడ్డి సర్పంచులు స్వామి భాస్కర్ ఆండాలు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

నార్కట్ పల్లి, జనవరి 28( ప్రజా జ్యోతి ): సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణ కట్నాల హుండీని మరియు అగ్నిగుండాల హుండీ నీలెక్కింపు చేశారు. కళ్యాణం హుండీ ఆదాయం రూ.5,56,747/- లు, అగ్ని గుండాల రోజు రూ.65949/- లు, మొత్తం కలిపి రూ.6,22, 696/- వచ్చినట్లు ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు, సహాయ కమిషనర్ భాస్కర్, దేవాదాయ, ధర్మాదాయ, నల్లగొండ మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నార్కట్ పల్లి, జనవరి 28 ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా



నార్కట్ పల్లి మండలం కొండపాక ని గూడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి సుజాత కు మంజూరైన 22,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె భర్త బాల నర్సింహకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుగుడు నాగేష్ యాదవ్, జీడిమెట్ల చలపతి రెడ్డి, సామ అంజిరెడ్డి, మారం కొండల్ రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, మేక రమేష్ రెడ్డి, దాసరి శివరాజు, మహమ్మద్ రహీం ఖాన్, నూర్ మొహమ్మద్, పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి)

2026 సాధారణ పురపాలక ఎన్నికల సంబంధించి భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో బుధవారం నామినేషన్లు స్వీకరణ ప్రారంభం అయ్యింది. స్థానిక వినోభా మందిరంలో నామినేషన్లను స్వీకరించిన వివరాలు మేరకు, 5వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున బాత్క లింగస్వామి, 9వ వార్డు నుండి బీజేపీ పార్టీ తరపున వలందాసు మాధవి నామినేషన్ దాఖలు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు. మొదటిరోజు




మొత్తం 2 నామినేషన్లు స్వీకరించబడ్డాయి.

# వేరుశనగ పంట లాభసాటి..వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ

**మునుగోడు, జనవరి,28,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలోని కిష్టాపురం గ్రామంలో జాతీయ నూనె గింజల పథకం కింద యాసంగిలో విత్తనాలు పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ రైతులకు నూనె గింజల పంటలు వేయాలని సలహాలు అందించి యాసంగి రైతులకు ప్రతి ఒక్కరు పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు ఈ



కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్ మాల్గు శ్రీను ,మాజీ ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ,భీమనపల్లి శంకరయ్య, మహేశ్వరం శంకరయ్య, జాజుల యాదయ్య, జాజుల కృష్ణయ్య, ఏనుగుల రమేష్, రాజు, మునుకుంట్ల పరమేష్, లింగాల శేఖర్, నందిపాటి భూపాల్ తదితరు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవం

నార్కట్ పల్లి, జనవరి 28( ప్రజా జ్యోతి ): మండలకేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం? థామస్ అల్వా ఎడిషన్ చిత్ర? పటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ఎలక్ట్రిషన్ జెండాను యూనియన్ అధ్యక్షులు మర్రి యాదగిరి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే భేదం లేక అన్ని పనులు సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ అల్వా ఎడిషన్ కృషి అని కొనియాడారు. థామస్ అల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 28 నఎలక్ట్రిషన్ దినోత్సవం గా పరిగణిస్తూ ఎలక్ట్రిషన్లు అంత పండగలాగా ఘనంగా జరుపుకుంటామని అన్నారు. ఎలక్ట్రిషన్స్ అందరం ఐక్యతతో సంఘం బలోపేతనికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న, బెల్లి దశరథ, బట్టబోతుల అజయ్, ఉపాధ్యక్షులు దబ్బేటి కనకారావు, కోశాధికారి అంజన్ గౌడ్ ,సహాయ కార్యదర్శి పి సత్తిరెడ్డి ,ఆర్గనైజర్ పోగుల వీరబాబు, చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి ఉడుగు చిరంజీవి, దార వెంకన్న ,ఎలక్ట్రిషన్ రమేష్ చందు ,శివశంకర్ ,రవి, పరమేష్, కర్నే శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర యాదగిరి, బోయ కృష్ణయ్య?, చందు, మేడబోయిన సాయి, నడింపల్లి కిరణ్, బెల్లి మహేష్, భీంపాక పరమేష్, దేప సురేందర్ రెడ్డి, బండ రఘు, వెంకట్ రెడ్డి, శివ పాల్గొన్నారు.



# మోత్కూర్ జిల్లా వ్యవసాయ విస్తరణ జేఏసీ అధ్యక్షుడిగా గోపీనాథ్

**మోత్కూరు జనవరి 28 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ అధ్యక్షుడిగా మోత్కూర్ క్లస్టర్ వ్యవసాయ అధికారి తుంగ గోపీనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ, వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అతని ఎన్నికకు హర్షం వ్యక్తం చేసిన మోత్కూర్ మండల ఏఈఓ ముప్పడి అశోక్, సింహ ప్రసాద్తో పాటు పలువురు మండల వ్యవసాయ అధికారులు గోపీనాథ్?కు అభినందనలు తెలిపారు.



# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ



**పెన్ పహాడ్ జనవరి 28(ప్రజా జ్యోతి):**

జాతీయ దినపత్రిక ప్రజా జ్యోతి క్యాలెండర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో 2026 క్యాలెండర్ ను సోమవారం సబ్ ఇన్స్పెక్టర్ కస్తాల గోపికృష్ణ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వార్తలు సేకరించడంలో ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక ముందంజలో ఉందని అన్నారు. పెన్ పహాడ్ మండలంలో వార్తలు స్వీకరించి ప్రజల సమస్యలు దినపత్రికలో ప్రచురించడంలో మండల విలేకరి,కీర్తి యలమంచయ్య ప్రజాజ్యోతి దినపత్రిక ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# పీఓఈఎంతో అకాలేసియా కార్డియా బాధితురాలికి ఉపశమనం

**మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం విజయం**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి):**

అత్యాధునిక పీఓఈఎంతో అకాలేసియా కార్డియా బాధితులకు ఉపశమనం కలుగుతుందని మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ అండ్ హెపటాలజిస్ట్ డాక్టర్ కిషన్ నున్సవత, యశోద హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆహారం మింగలేని అరుదైన వ్యాధి అయిన అకాలేసియా కార్డియాతో బాధపడుతున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన 63 ఏళ్ల మహిళకు మలక్?పేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీలో నొప్పి, బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమె తమ ఆసుపత్రిలో చేరారని అన్నారు. వైద్య పరీక్షలు, ప్రత్యేక ఎండోస్కోపిక్ మూల్యాంకనంలో రోగికి టైప్ వన్ అకలాసియా కార్డియాగా నిర్ధారణ అయిందన్నారు. తమ హాస్పిటల్ వైద్యులు ఆధునిక పిఓఈఎం పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటోమీ అనే అత్యాధునిక ఎండోస్కోపిక్ చికిత్సను విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స లేకుండానే అన్నవాహిక కండరాల ఒత్తిడిని తగ్గించి, ఆహారం సజావుగా లోపలికి వెళ్లేలా చేశారని తెలిపారు. ఈ చికిత్స అనంతరం రోగి ఆహారం మింగగలగడం పూర్తిగా మెరుగుపడిందని తెలిపారు. ఏలాంటి సంక్లిష్టతలు లేకుండా చికిత్స పూర్తయ్యిందని, రోగి ఆరోగ్యం వేగంగా కోలుకుందని పేర్కొన్నారు. యశోదా హాస్పిటల్?లో ఉన్న అత్యాధునిక ఎండోస్కోపిక్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య బృందం ,సమగ్ర వైద్య నిర్వహణ వల్లే ఈ క్లిష్టమైన చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు.




# మాకూ అవకాశం కల్పించండి...!

**ఎమ్మెల్యేను కోరిన ఆర్యవైశ్యులు**

**మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):**

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ పట్టణంలో ఆర్యవైశ్యుల పాత్ర అన్ని రంగాల్లో కీలకంగా ఉంటుంది. పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారులుగా ఉన్నారు. మిర్యాలగూడ రాజకీయాలలో కూడా క్రియాశీలకంగా ఆర్యవైశ్యుల పాత్ర ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో తమకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ని కలిసి వినతి చేశారు. గత కొంతకాలంగా బి ఎల్ ఆర్ చేపట్టిన అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలుఅందిస్తున్నామని, రాజకీయ సేవలో కూడా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సానుకూలంగా స్పందించారు. అవకాశం ఉన్న వార్డులలో ఛాన్స్ ఇస్తామని, గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్,ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోపచ్చుకోవాలి

**సర్పంచ్ తరాల కవిత ఆంజనేయులు**

**నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి.**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని సర్పంచ్ తరాల కవిత ఆంజనేయులు అని అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం నర్సింహులగూడెం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘా (అక్కా చెల్లెళ్లకు) ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి బి కే బాలగాని రేణుక, వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా ఫ్లెక్సీల ఏర్పాటు,గోడ పైన రాతలు రాయొద్దు - ఆర్ ఓ జి. శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ): మునిసిపల్ ఎన్నికల కోడ్ రాకముందే, పార్టీలు అభ్యర్థిత్వం ప్రకటించక ముందే మిర్యాలగూడలో కొంతమంది ఆశావహులు ఫ్లెక్సీలు పెట్టి ప్రచారం ప్రారంభించగా మునిసిపల్ అధికారులు బుధవారం ఫ్లెక్సీలు తొలగించారు. ఎన్నికల కోడ్ మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి అమలులోకి రాగ, ముందే కొన్ని వార్డులలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులమని తమను గెలిపించాలని ఆయా పార్టీల ముఖ్యుల ఫొటోలతో ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, అది కూడ విద్యుత్ శాఖ స్థంభాలపై పెట్టగా మునిసిపల్ ఎన్నికల ఎంసీసీ టీం గమనించి బుధవారం తొలగించారు. అదేవిధంగా కొన్ని పార్టీల ఆశావహులైన కొంతమంది ఆయా పార్టీల అభ్యర్థులు వారం, పదిహేను రోజుల క్రితమే ఓటర్లకు గిఫ్టులు అందజేసినట్లు సమాచారం . ఈ సందర్భంగా కమీషనర్ జి. శ్రీనివాస్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేసిన ఫ్లెక్సీలు పెట్టిన, గోడలపై రాతలు రాసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారికంగా అనుమతులు పొంది ఏదైనా ప్రచారం చేసుకోవాలని ఆయన అన్నారు.

# నాగారం కెనరా బ్యాంక్ మేనేజర్ గా వనమాల శ్రీహరి

**నాగారం జనవరి 28 ప్రజా జ్యోతి.**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంనాగారం మండల నాగారం బంగ్లా గ్రామంలో కెనరా బ్యాంక్ (సిండికేట్) బ్యాంకు మేనేజర్ గా బుధవారం వనమాల శ్రీహరి స్వీకరించారు. అనంతరం బ్యాంక్ ఉద్యోగులు ,సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ పని చేసిన అనంత గుప్తా 30 సంవత్సరాలు దేశ విదేశాల్లో పనిచేసి ఇటీవల నాగారం బ్రాంచ్ లో వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం ఆయన స్థానంలో నాగారం కెనరా బ్యాంక్ మేనేజర్ గా వనమాల శ్రీహరి నేడు బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ బ్యాంకు ఖాతా దారులకు వ్యాపార సంస్థలు, రైతులకు రుణాలు మంజూరు చేస్తూ , నాగారం బ్రాంచ్ ని అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, సిహెచ్ నాయుడు, ప్రేమ్ కుమార్, సుభాని, భార్గవ్, కిషోర్ తదితరులు ఉన్నారు.

